# మెరుగైన వేతన సవరణ కోసం జరుగుతున్న పోరాటంలో సాధించిన ఘన విజయానికి అభినందనలు

**- బిఎస్ఎన్ఎల్ఇయు**

సోదరీసోదరులారా!

18.5.2009న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐక్యవేదికతో జరిగిన చర్చలలో బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఈ క్రింది హామీలు రాత పూర్వకంగా ఇచ్చింది:-

**1) అడ్వాన్స్ పెంపుదల:** ఇంతకుముందు చెల్లించిన 4 బేసిక్ పేలకు అదనంగా మరో 2 బేసిక్ పేలు అదనంగా చెల్లించబడుతుంది (20.5.2009న ఆర్డర్సు ఇచ్చారు).

**2) హెచ్ఆర్ఏ :** ఎ1 (హైదరాబాద్) నగరాలలో రివైజ్డు పే స్కేల్సు పై (వేతన సవరణ జరిగిన తరువాత) 30% హెచ్ఆర్ఏ 27.2.2009 నుండి ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా చెల్లించ బడుతుంది. 15% హెచ్ఆర్ఏ ఉన్న స్టేషన్లలో 20%, 7.5 మరియు 5% వున్న స్టేషన్లలో 10% హెచ్ఆర్ఏ 27.2.2009 నుండి ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా చెల్లించబడుతుంది. (ఆర్డర్సు 20.5.2009న ఇచ్చారు. రివైజ్డు హెచ్ఆర్ఏ రేట్సు అమలుతో పాటు సిసిఏ రద్దు చేయాలని 6వ వేతన సంఘం చేసిన సిఫార్సు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు జరిగింది. ఇదే విధంగా బిఎస్ఎన్ఎల్‌తో సహా ప్రభుత్వరంగ సంస్థల ఎగ్జిక్యూటివ్స్ అందరికీ సిసిఏ రద్దయింది. ఇదే ప్రకారం బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కి కూడా రివైజ్డ్ హెచ్ఆర్ఏ రేట్లు 27.2.2009 నుండి అమలులోకి వచ్చినందున ఆ తేదీ నుండి సిసిఏ రద్దయింది. హైదరాబాద్ తదితర ఎ1 నగరాలకు పే రివిజన్ తరువాతనే హెచ్ఆర్ఏ అధికంగా వస్తుంది కాబట్టి అప్పటివరకు సిసిఏను కొనసాగించాలని కోరుతూ కామ్రేడ్ నంబూదిరి 21.5.2009న మేనేజ్‌మెంట్‌కు లెటరు రాశారు.)

**3) వేతన సవరణ కాలపరిమితి ఐదు సంవత్సరాలు:** ఈ డిమాండ్‌ను డిపిఇ గైడ్‌లైన్స్ ప్రకారం డిఓటికి రిఫర్ చేయబడుతుంది.

**4) ఫిట్‌మెంట్ బెనిఫిట్:** పే + 78.2% పే పై ఉన్నత స్థాయి ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా ఫిట్‌బెనిఫిట్ డిమాండ్ పై వేతన సవరణ కమిటీలో చర్చలు కొనసాగుతాయి.

**5) పెన్షనరీ బెనిఫిట్స్:** బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన డిఓటి ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా సవరించబడిన పెన్షనరీ బెనిఫిట్స్ అమలుకు డిఓటి అంగీకరించి 4.5.2009న ఆర్డర్సు ఇచ్చింది. (బిఎస్ఎన్ఎల్ ఇయు కృషి వలన ఈ ఆర్డర్సు వచ్చాయి.) ఈ ఆర్డర్సు ప్రకారం 1.1.2006 తరువాత రిటైరైనవారికి డిసిఆర్‌జి సీలింగు పరిమితి రూ. 3.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెరిగింది. 1.1.2006 తరువాత రిటైరైన వారికి ఆఖరు నెల బేసిక్ పే లేదా ఆఖరు 10 నెలల సగటు బేసిక్ పే, ఏది ఎక్కువయితే దానిపై, పెన్షన్ లెక్కింపు జరుగుతుంది. 20 సం॥ల క్వాలిఫయింగ్ సర్వీసు పూర్తిచేసిన వారికి పూర్తి పెన్షన్ లభించే విధానం 2.9.2008 తరువాత రిటైరైనవారికి వర్తిస్తుంది.

**బిఎస్ఎన్ఎల్‌లో రిక్రూటరైనవారికి పెన్షన్ స్కీము** డిమాండ్‌పై వేతన సవరణ కమిటీలో చర్చలు జరుగుతాయి.

**6) పెన్షనర్లకు 50% ఐడిఏ మెర్జరు:** దీనిని ఆమోదించాలని కోరుతూ డిఓటికి రాశామని, డిఓటితో సంప్రదించి త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని మేనేజిమెంటు హామీ ఇచ్చింది. (డిడిజి ఎస్టాబ్లిష్‌మెంట్ (డిఓటి)తో 20.5.2009న బిఎస్ఎన్ఎల్ఇయు జనరల్ సెక్రటరీ కా॥ నంబూదిరి దీనిపై చర్చించారు. తమ లీగల్ సెల్ నుండి రిపోర్టు ఇచ్చిన అనంతరం దీనిపై నిర్ణయం తీసుకొంటామని డిడిజి హామీ ఇచ్చారు.)

**7) బేసిక్ పే పై 5% ఇంక్రిమెంటు, ప్రమోషన్ సందర్భంగా 2 ఇంక్రిమెంట్లు (బేసిక్ పే లో 10%), ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా అలవెన్సులు మరియు పెర్క్స్** తదితర డిమాండ్స్ పై వేతన సవరణ కమిటీలో చర్చలు కొనసాగుతాయి.

**8) త్వరగా వేతన సవరణ ఒప్పందం:** వేతన సవరణ కమిటీ సమావేశాలు వెంటవెంటనే జరిపి సాధ్యమైనంత త్వరలో వేతన సవరణ ఒప్పందం జరిగేందుకు తోడ్పడతామని మేనేజిమెంటు హామీ ఇచ్చింది.

రాతపూర్వకంగా ఈ విధమైన హామీలు లభించినందున మే 19, 20 సమ్మెను బిఎస్ఎన్ఎల్ఇయు ఐక్యవేదిక వాయిదా వేసింది. సమ్మెలో పాల్గొనేందుకు సంసిద్ధమై మేనేజిమెంటు దిగివచ్చేలా చేసి ఈ ఘన విజయం సాధించేందుకు తోడ్పడిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాము.

BSNLEU

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**.................................... శాఖ**